
విజయం
· అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శుక్రవారం /జులై 14 / 2023
https://vijayamdaily.com





# నామ ఆలోచన అత్యద్భుతం

- నామ ఆధ్వర్యంలో సమస్యలపై కేంద్ర మంత్రులకు వినతులు
- నామకు ధన్యవాదాలు

## న్యూఢిల్లీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా ప్రతినిధులు

ఖమ్మం, జూలై 13(విజయం న్యూస్):

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేతృత్వం..నిర్దేశకత్వంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు విడతల వారీగా న్యూఢిల్లీకి విజ్ఞాన యాత్ర నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇటీవల ఖమ్మం జిల్లాకు చెందిన జెట్పీటీసీలు, ఎంపీపీ లు, పార్టీ మండల అధ్యక్షులు న్యూఢిల్లీ విజ్ఞాన యాత్ర ముగించుకుని వచ్చిన సంగతి విదితమే. అయితే తాజాగా మలి విడతలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జెట్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు న్యూఢిల్లీకి ఏపీ ఎక్స్ ప్రెస్‌లో ఖమ్మం నుంచి గురువారం బయలు దేరి వెళ్లారు. వీరంతా అక్షరధామం, రెడ్ ఫోర్ట్, తాజ్ మహల్, పార్లమెంట్, తదితర తదితర చారిత్రక ప్రదేశాలను సందర్శించి, విజ్ఞానాన్ని సముపార్జిస్తారు. అంతేకాకుండా నామ నాగేశ్వరరావు నేతృత్వంలో సమస్యలపై కేంద్ర మంత్రులను కూడా కలుస్తారు.

➤ వివరాలు 02లో..

## బీసీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం అందజేయాలి

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్




ఖమ్మం ప్రతినిధి, జులై13(విజయం న్యూస్):

ఈ నెల 15 నుంచి బీసీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ నుంచి బీసీ కుల వృత్తులు, చేతి వృత్తులకు ఆర్థిక సహాయం పథకం అమలు పై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీ కులవృత్తులు, చేతి వృత్తులను సంరక్షించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో అనేక చర్యలు తీసుకున్నారని మంత్రి తెలిపారు.

➤ వివరాలు 02లో..



➤ వివరాలు 03లో..

## పొంగిన రేపల్లెవాడ వాగు

- రాకపోకలకు అంతరాయం
- ఏన్కూర్ లో జోరుగా వర్షం..భారీ వరదలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఏన్కూరు జూలై 13(విజయం న్యూస్)

ఏన్కూరు మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో పలుచోట్ల వాగులు వంకలు పొంగి పొర్లగా, మరి కొన్ని చోట్ల వాగుల్లోకి నీరు గణనీయంగా చేరింది. గురువారం ఉదయం నాచారం.. రేపల్లెవాడ గ్రామాల మధ్య వాగు పొంగటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# నామ ఆలోచన అత్యద్భుతం



**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు చారిత్రక అంశాలను అక్కడి వారిని అడిగి తెలుసుకొని. విజ్ఞాన విషయాలను మననం చేసుకుంటారు.ఆగ్రా వెళ్లి అబ్బురపర్చే తాజ్ మహల్ కట్టడ సౌందర్యాన్ని కూడా తిలకిస్తారు.ఈ నెల 17వ తేదీ వరకు ఈ విజ్ఞాన యాత్ర కొనసాగుతుందని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం తెలిపింది.

**నామకు ధన్యవాదాలు..**

ఎంపీ నామ నాగేశ్వరరావు ఎంతో ముందు చూపుతో విజ్ఞాన సముపార్జన కోసం, విజ్ఞాన యాత్ర ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ నామ నాగేశ్వరరావుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రత్యేకించి ధన్యవాదాలు తెలిపారు. నామ గారి ద్వారా వివిధ సమస్యలపై కేంద్ర మంత్రులను కలసి వినతి పత్రాలు అందించడం జరుగుతుందని ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఎంపీ నామ చలువ వల్లనే తాము న్యూఢిల్లీ వెళ్లి ఎన్నో తెలియని చారిత్రక కట్టడాలను సందర్శించే అదృష్టం కలిగిందని చెప్పారు. పుస్తకాల్లో చదివిన చారిత్రక కట్టడాలను స్వయంగా చూసి, ఎంతో అనుభూతిని పొందడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు.సొంత ఖర్చుతో తమకు విజ్ఞాన యాత్ర ఏర్పాటు చేసిన ఎంపీ నామ నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు ...ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని పేర్కొన్నారు.

**నామ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రులకు వినతులు**

ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు ఎంపీ నామ నాగేశ్వరరావు నేతృత్వంలో రోడ్లు, రైల్వే, పామాయిల్ రైతుల సమస్యలతో పాటు భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్, జిల్లాలో కేంద్రీయ, నవోదయ విద్యాలయాల ఏర్పాటు, తదితర సమస్యలపై పలువురు కేంద్ర మంత్రులను, సంబంధిత ఉన్నతాధికారులను కలసి లేఖలు అందజేస్తారు. ఈ విడత విజ్ఞాన యాత్రలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు (పాల్వంచ), సొసైటీ అధ్యక్షులు మండే వీర హన్మంతరావు, అన్నపురెడ్డిపల్లి అశ్వారావుపేట, దమ్మపేట, పాల్వంచ , చంద్రుగొండ, లక్ష్మీదేవిపల్లి, ములకలపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, బండి పుల్లారావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, పూసల విశ్వనాధం,మల్లెల శ్రీరామ్మూర్తి, మంతపురి రాజుగౌడ్, దారా వెంకటేశ్వరరావు, కొట్టి వెంకటేశ్వరరావు, మోరంపూడి అప్పారావు, జెట్పీటీసీలు పైడి వెంకటేశ్వరరావు(దమ్మపేట), బరపాటి వాసుదేవరావు(పాల్వంచ), భరత లాలమ్మ, భరత రాంబాబు, భరత లాస్యశ్రీ (అన్నపురెడ్డిపల్లి), జెట్పీ కో ఆప్షన్ సయ్యద్ రసూల్, ఎంపీపీలు జల్లేపల్లి శ్రీరామ్మూర్తి (అశ్వారావుపేట), మేడి సరస్వతి (పాల్వంచ), మట్ల నాగమణి (ములకలపల్లి, భూక్యా సోన (లక్ష్మీదేవిపల్లి), భూక్యా బాలాజీ, పాయం లలిత, సున్నం ప్రసాద్(అన్నపురెడ్డిపల్లి), సోయం ప్రసాద్(దమ్మపేట), కొత్తగూడెం కు చెందిన పాటిబండ్ల వీరవర ప్రసాద్ విజ్ఞాన యాత్రలో ఉన్నారు.

# బీసీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం అందజేయాలి

**మొదటి పేజీ తరువాయి..**

కుల వృత్తులు చేతివృత్తులు చేసుకునే వారికి ప్రోత్సాహం అందిస్తే ఆర్థికంగా ఎదుగుతారనే ఉద్దేశంతో లక్ష రూపాయలు గ్రాంట్ అందించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిర్ణయించారని, ఈ పథకాన్ని జూన్ 9వ తారీఖున ముఖ్యమంత్రివర్యులు లాంచనంగా ప్రారంభించారని మంత్రి పేర్కొన్నారు. జూన్ 20 వరకు బీసీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం కోసం 5 లక్షల 28 వేల దరఖాస్తులు స్వీకరించామని, వీటి నుంచి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సహాయం అందే వరకు ఈ పథకం కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. జూలై మాసంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 300 మందికి జూలై 15 నుంచి లక్ష రూపాయలు చెక్కుల పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 50 మంది లబ్ధిదారులకు మాత్రమే వర్తిస్తుంది, కొన్ని వర్గాల వారికి మాత్రం వస్తుందని అసంపూర్తి వార్తలు ప్రచారంలో ఉన్నాయని, ఇవి ఏ మాత్రం వాస్తవం కాదని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని, చివరి లబ్దిదారుడికి సహాయం అందే వరకు ప్రతి నెలా చెక్కుల పంపిణీ ఉంటుందని మంత్రి తెలిపారు. బీసి కులవృత్తుల, చేతి వృత్తుల కింద దరఖాస్తు చేసుకున్న వారిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికి దశల వారీగా పథకం అమలవుతుందని, ప్రతి నెల లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తామని తెలిపారు. జులై 15 నుంచి బీసీ కుల వృత్తులకు, చేతి వృత్తుల చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే సమక్షంలో ప్రారంభించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ సహాయం అందుకున్న లబ్దిదారుల వారికి నచ్చిన చోట అవసరమైన పరికరాలు కొనుగోలు చేసి కులవృత్తి చేసుకోవచ్చని, నెల రోజుల లోపు అధికారులు సదరు లబ్దిదారుని యూనిట్ వివరాలు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని మంత్రి తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయం పథకం కింద దరఖాస్తు చేసుకున్న 5.28 లక్షల అభ్యర్థులలో 15 కుల వృత్తుల, చేతి వృత్తుల వారికి మొదటి ప్రాధాన్యం అందించాలని, ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను జిల్లా ఇంఛార్జి మంత్రిచే ఆమోదింప చేసుకొని జూలై 15 నుంచి చెక్కుల పంపిణీప్రా రంభిం చాలని అన్నారు. ప్రతి నెల చెక్కుల పంపిణీ ఉంటుందని, జూలై మాసంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 300 మంది లబ్ధిదారులకు పథకం అమలవుతు ందని తెలిపారు. బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం కోసం వచ్చిన ఏ దరఖాస్తును తిరస్కరించడం లేదని, దారిద్ర్య రేఖ దిగువన ఉన్న వారందరికి దశల వారీగా పథకం వర్తింపజేయాలని ప్రభుత్వంనిర్ణయిం చిందని ఆయన తెలిపారు. బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయం పథకం కింద జిల్లాలో జూన్ 20 నాటికి 26,451 దం ఖాస్తులు అందాయని, ప్రభుత్వ మార్గద ర్శకాల కనుగుణంగా లబ్ధిదారులకు చెక్కు లను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగలి, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా బీసి అభివృద్ధి అధికారి జ్యోతి, సంబంధిత శాఖ ల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కూసుమంచిలో సబ్ స్టేషన్ ఎదుట నిరసన

(కూసుమంచి-విజయంన్యూస్)

పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాలతో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఉచిత కరెంటు దండగ, మూడు ఎకరాలకు మూడు గంటలు కరెంటు చాలు అనే వ్యాఖ్యలపై బారాస శ్రేణులు, రైతులు భారీ ఎత్తున కూసుమంచి విద్యుత్ సబ్ స్టేషన్ చేరుకొని నిరసన తెలిపాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, మండల నాయకులు మల్లీడి వెంకన్న, సర్పంచులు కాసాని సైదులు, పద్మారెడ్డి, బానోతు కిషన్, బానోతు నాగేశ్వరావు, జక్కుల వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ నెంబర్ షేక్ అలీ, గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు బిక్షం, కొక్కిరేణి సీతారాములు, కొండపల్లి సతీష్,సంద్ర బజార్, వడిత్య రామ్మూర్తి, శీలం శంకర్, దాసరి బాలకృష్ణ, నెల్లూరి వీరభద్రం, తోటకూరి నాగేశ్వరరావు, బొలికొండ శ్రీకాంత్, బానోతు శ్రీనివాస్, రామ్మూర్తి, ఏఎంసీ నెలకొండపల్లి డైరెక్టర్ పడిశాల గోపి, ఆత్మ డైరెక్టర్ ఫుల్సింగ్, శివాలయం డైరెక్టర్ నల్లగాటి నాగయ్య, నాయకులు ఉడుగు వెంకటేశ్వర్లు, అంబాల శ్రీను, మల్లయ్య, కిరణ్ రెడ్డి, వడిత్య సైదులు, నిమ్మని నాసరయ్య, జగిత్యా, సోషల్ మీడియా అధ్యక్షుడు బాలకృష్ణ, యూత్ అధ్యక్షుడు బుచ్చిబాబు, ఎస్టి సెల్ అధ్యక్షుడు కోటి జాదవ్ మరియు నాయకులు, యువకులు, రైతులు పాల్గొన్నారు.



## కాంతమ్మకు ఎమ్మెల్యే సండ్ర నివాళి

**తల్లాడ జూలై13 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం ముద్దునూరు గ్రామానికి చెందిన ఖమ్మంపాటి కాంతమ్మ (95) బుధవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముద్దునూరు వెళ్లి కాంతమ్మ భౌతిక గాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు హోర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌యస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, జోనల్ చైర్మన్ దిరిసాల దాసురావు, పట్టణ అధ్యక్షులు జివిఆర్, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కట్టా. రాము, సర్పంచ్ చింతల రేణుక, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ రావు మృతికి ఎంపీ నామ సంతాపం

### ఫోన్‌లో కుటుంబ సభ్యులకు పరామర్శ

**ఖమ్మం, జూలై 13(విజయం న్యూస్)**



శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ సంస్థల వ్యవస్థాపకుడుడాక్టర్ బీఎస్ రావు ఆకస్మిక మృతి పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. వారి ఆకస్మిక మరణంతో మాటల్లో చెప్పలేనంత బాధ కలిగిందన్నారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో రావు ప్రధాన పాత్ర పోషించారని నామ కొనియాడారు. ఆయన మరణం ఖచ్చితంగా తీరని లోటు అన్నారు. బీఎస్ రావు కుటుంబంతో ఉన్న అవినాభావ సంబంధాన్ని నామ గుర్తు చేసుకొని బాధ పడ్డారు. ఈ సందర్భంగా నామ ఫోన్ చేసి కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఎస్ రావు ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యాన్ని ప్రసాదించాలని నామ దైవాన్ని ప్రార్థించారు.

## పొంగిన రేపల్లెవాడ వాగు

మొదటి పేజీ తరువాయి..



సమాచారం తెలుసుకున్న తహసిల్దార్ ముజాహిద్, ఎస్సై బాదావత్ రవి, రేపల్లెవాడ వాగును పరిశీలించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రెవెన్యూ, పంచాయతీ వారి సహకారంతో వాగుకు ఇరువైపులా రోడ్డుపై ట్రాక్టర్లను అడ్డుగా పెట్టారు. భారీ వర్షాలు తాసిల్దార్, ఎస్సై కోరారు.

### జూలురుపాడులో

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జూలూరుపాడు మండలంలోని పడమటి నర్సాపురం బేతాళపాడు గ్రామాల మధ్య ఉన్న తుమ్మల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. బ్రిడ్జిపై కి వరద నీరు పొంగి ప్రవహించడంతో వాహన దారులు ఇబ్బందులు పడ్డారు.దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది.వరద నీటితో పత్తి చేలు ముంపుకు గురయ్యాయి. నిన్న సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జూలూరుపాడు మండలం పరిసర ప్రాంతాల్లో వరద నీరు చేరడంతో ప్రజల ఇక్కట్లు పడుతున్నారు. ఎటుచూసినా నీరు నిలిచి, చిన్న చిన్న కుంటలు సైతం తటాకాలను తలపిస్తున్నాయి. పచ్చని పొలాల్లోకి వరద నీరు చేరడంతో పత్తి చేలు ముంపుకు గురయ్యాయి.

# ఇల్లందు నియోజకవర్గంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన



**(ఇల్లెందు-విజయం న్యూస్):**

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇల్లందు నియోజకవర్గంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించి దీవెనలు అందజేశారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయాలను కూడా అందించారు. ఆపదలో అండగా ఉంటాననే భరోసా కల్పించారు. అదేవిధంగా గార్ల, బయ్యారం గ్రామాల్లో గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పక్షాన తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి ప్రధాన డిమాండ్ల అన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారించాలని పొంగులేటి డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతా కల్పించాలని, ప్రస్తుతం వారు తీసుకుంటున్న సుమారు రూ. 9వేల వేతనాన్ని రెట్టింపు చేయాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.





# ఉద్యమకారుడు సంగయ్యను పరామర్శించిన సోమన్న

**(కూసుమంచి-విజయం న్యూస్)**



జై తెలంగాణ జైజై సామాజిక తెలంగాణ ..ఉద్యమ సహచరుడికి ఆత్మస్థైర్యం కల్పిస్తూ... బత్తుల సోమయ్య పరమర్శారు. కూసుమంచి మండలంలో చిన్నం సంఘయ్య పేరు తెలియని వారంటూ ఉండరు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం ఎన్నో లాఠీదెబ్బలు తిని, ఎన్నో కేసులను ఎదుర్కొని, చివరకు తన మామిడి తోటను సమైక్యవాదులు నరికించినా మొక్కవోని ధైర్యంతో ఎదురు నిలిచి రాష్ట్రం సిద్ధించేవరకూ ఉద్యమంలో నిలబడగలిగిన వ్యక్తి చిన్నం సంఘయ్య. అలాంటి ఉద్యమనాయకుడికి అనుకోకుండా, మోటారు సైకిల్ పై కూసుమంచి వెళ్తుండగా యాక్సిడెంట్ జరిగి కుడి భుజం విరిగింది. ఖమ్మంలో ఆర్థో డాక్టర్ వద్ద కట్టువేయించు కాని స్వగ్రామం కిష్టాపురం చేరుకున్న ఉద్యమ సహచరుడు చిన్న సంఘయ్యను తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య ఆయన యింటికి వెళ్ళి పరామర్శించారు. కష్టాల్లో ఉన్నప్పుడు మేము ఉన్నామంటూ భరోసా కల్పిస్తూ, అధైర్య పడవద్దనీ, ధైర్యమిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ . తో తొలి అడుగు నుండి క్రియాశీలకంగా, రాష్ట్రం సిద్ధించేవరకూ పోరాటం చేసిన ఉద్యమకారులను అదుకో వలసిన నైతిక బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందనీ, బత్తుల సోమయ్య అన్నారు.

### చిన్నం సంఘయ్యను పరామర్శించిన వారిలో

ఉద్యమకారుల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదా సు శ్రీనివాస్ రావు, తప్పి లింగయ్య, కూరపాటి కృష్ణ మూర్తి, వడియా రాజేష్ నాయక్, అంబాల రామారావు, వుల్లోజు వెంకన్న, కోడూరి భిక్షమయ్య, వడ్డెబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతం చేయండి

- త్వరతగతిన లబ్దిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలి
- అల్లిపురం, వైఎస్ఆర్ నగరలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం జులై 13(విజయం న్యూస్):**
డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతం చేసి, త్వరితగతిన లబ్దిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని అల్లిపురం, వైఎస్సార్ నగర్‌లో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. అల్లిపురంలో 8 బ్లాకుల్లో 192 గృహాలను జి ప్లస్ 2 పద్దతిలో నిర్మాణాలకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. 168 గృహాల పనులు ప్రారంభించగా, ప్లాస్టింగ్ దశకు చేరుకున్నట్లు తెలిపారు. బ్లాకుల వారిగా పనులు పూర్తిచేసి, పూర్తి అయిన బ్లాకులను వెంట వెంటనే అందజేయాలన్నారు. వైఎస్ఆర్ నగర్ లో 4 బ్లాకుల్లో జి ప్లస్ 2 పద్దతిలో 96 గృహాలు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇట్టి గృహాల్లో ప్లాస్టింగ్ మిగులు పనులు చేపట్టాల్సి ఉందని అన్నారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు త్వరగా పూర్తయితే బిల్లులు వెంటనే వస్తాయని ఆయన తెలిపారు. వర్కర్లను పెంచాలని, అన్ని బ్లాకుల్లో పనులు చేపట్టాలని ఆయన అన్నారు. పనుల్లో రోజువారి పురోగతి ఉండాలని, అధికారులు రోజు పనులు జరిగేట్లు పర్యవేక్షణ చేయాలన్నారు. అధికారులు ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు.అనంతరం వై.ఎస్.ఆర్ నగర్ బస్తీ ధవాఖానలో వైద్య సేవలను కలెక్టర్ ఆకస్మిక తణిఖీ చేశారు. అందించే వైద్య సేవలు, ఔషధాల నిల్వ వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిజనల్ వ్యాధుల ప్రబలుతున్నందున వైద్య అధికారులు ప్రత్యేక శ్రద్ధకనబర్చి వచ్చే రోగులకు నిరంతరాయంగా వైద్య సేవలందించాలన్నారు. వై.ఎస్.ఆర్ నగర్‌లో ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పరచుకున్న వారికి ప్రభుత్వ ఉత్తర్వునెం.58, 59 పై అవగాహన కల్పించారు. డిమాండ్ చెల్లింపు త్వరితగతిన పూర్తిచేసి పట్టాలు పొందాలని తెలిపారు. పట్టాలు పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను నివాసులకు తెలియజేశారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారిని శిరీష, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, సర్వేల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, వైద్యాధికారులు డా?మౌర్య, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నేషనల్ డీవార్మింగ్ డే ను జయప్రదం చేయండి




**డీఎంఅండ్ హెచ్‌వో మాలతి**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
నేషనల్ డీవార్మింగ్ డే కార్యక్రమాలపై వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి సూచించారు. టీటీడీసి మీటింగ్ హాల్ నందు జిల్లావైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం, మిషన్ ఇంద్రధనస్సుకార్యక్రమం నేషనల్ డీవార్మింగ్ డే కార్యక్రమాల పై వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి మాట్లాడుతూ ఈ నెల 19 తేదీన జరగబోయే ఎన్ డీడి కార్యక్రమాన్ని పిల్లల అందరికీ డీ వార్మింగ్ మాత్రలు మింగించాలని, ఆగస్టు నెలలో జరగబోయే మిషన్ ఇంద్రధనస్సు, ఫైలేరియా మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాలు అమలు చేయడానికి తగిన ఏక్షన్ ప్లాన్ చేసి పగడ్బందిగా అమలు చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ పై కార్యక్రమాలు సంబంధించి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ డాక్టర్ రాజేంద్ర సింగ్, ఎన్ఎమ్ డాక్టర్ ప్రశాంత్ లు శిక్షణ ఇస్తారు కాబట్టి మీరు శ్రద్ధగా విని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని చెప్పారు అలాగే సీజనల్ వ్యాధుల ను అరికట్టుటకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే మాతాశిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు పెంచాలని చెప్పారు. ముఖ్యంగా డెంగ్ వ్యాధి లక్షణాలు, చికిత్సలు, పరీక్షలు, వ్యాప్తి చెందే మార్గాలు గురుంచి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు అలాగే అనుబంధ శాఖల సహకారంతో గ్రామాలలో పగడ్బంది చర్యలు చేపట్టి వ్యాధి నివారణ కార్యక్రమాలు అమలు చేయాలని కోరారు బ్రీడింగ్ చెక్కర్స్ ను నియమించి స్ప్రేయింగ్ కార్యక్రమం చేసిచలని, హై రిస్క్ గ్రామాలను గుర్తించ ఎక్కువ శ్రద్ధ పెట్టి వ్యాధులు ప్రబలకుండా నియంత్రించాలని ఆదేశించారు తదనంతరం శిక్షకులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం, మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమం మీద శిక్షణను ఇచ్చారు ఈ కార్యక్రమంలో డీ ఐ ఒ డాక్టర్ ప్రమీల, పీ ఓ ఎమ్ సీ హెచ్ డాక్టర్ సైదులు, డీ ఎమ్ ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, వైద్యాధికారులు, సూపరవైజర్లు, డెమో సాంబశివ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.





## శానిటేషన్ ట్రాక్టర్‌ను అడ్డుకున్న పంచాయతీ కార్మికులు

**ఏన్కూరు జూలై 13 (విజయం న్యూస్)**
మండల పరిధిలోని టీ.ఎల్ పేట గ్రామంలో గురువారం శానిటేషన్ ట్రాక్టర్ ను గ్రామ పంచాయతీ కార్మికులు అడ్డుకున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత ఎనిమిది రోజులుగా పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. వీరి సమ్మెతో గ్రామాల్లో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయింది. దీంతో చెత్తాచెదారాన్ని తీసుకెళ్లేందుగా శానిటేషన్ ట్రాక్టర్ రాగా పంచాయతీ కార్మికులు అడ్డుకున్నారు. గ్రామపంచాయతీ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, భీమా సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ ను, ప్రభుత్వాన్ని వారు కోరారు.

## ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే:దళపతి

**ఏన్కూరు జూలై 13 (విజయం న్యూస్)**



రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనని నాచారం దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ దళపతి భువనేశ్వర్ రాజు అన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగిందన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడుప్రచారం చేస్తున్నదని, తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని అన్నారు. కరోనా సమయములో ఎంతోమంది పేదలను ఆదుకున్న ఘనత ఎమ్మెల్యే సీతక్కదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ దే అధికారమన్నారు

## సమ్మె కార్మికులకు సరికొండ అప్పలరాజు అన్నదానం

**తల్లాడ జూలై 13 (విజయం న్యూస్)**



తల్లాడ మేజర్ పంచాయతీలో గత వారం రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తున్నారు. ఈరోజు నిర్వహించిన ఎనిమిదో రోజు సమ్మెలో తల్లాడ పట్టణానికి చెందిన మట్టమ్మ హోటల్ నిర్వాహకులు సరికొండ వీరరాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు అప్పలరాజు, మాజీ ఎంపీపీ పద్మావతి రమణమ్మ పంచాయతీ కార్మికులకు అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అప్పలరాజు కుటుంబ సభ్యులకు పంచాయతీ కార్మికులు ధన్యవాదాలు తెలియజేశారు.